నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హనుమకొండకు చేరుకున్న గవర్నర్.. స్వాగతం పలికిన పోలీస్ కమిషనర్

వరంగల్, మార్చి 29: వరంగల్ నగరంలో రెండు రోజుల పాటు జరుగనున్న జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ మంగళవారం సాయంత్రం కాజీపేట కు చేరుకున్నారు. కాజీపేట ఎన్ ఐటీలో ఆమె బస చేశారు. గవర్నర్ కు వరంగల్ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి స్వాగతం పలికారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానములో జరిగే సాంస్కృతిక ఉత్సవాలను ఆమె ప్రారంభిస్తారు.

హైదరాబాద్ బుధవారం 30-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 199 పేజీలు:4 వెల: రూ.1/-

ధాన్యం కొనుగోలుపై రాహుల్ గాంధీ ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత కౌంటర్

హైదరాబాద్, మార్చి 29:తెలంగాణలో ధాన్యం కొనుగోలుపై రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌంటర్ ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసం ట్విట్టర్‌లో సంఘీభావం చెప్పడం సరికాదన్నారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్రానికో విధానం ఉండకూడదన్నారు. పంజాబ్, హర్యానాలో ధాన్యం సేకరించిన మాదిరిగానే తెలంగాణ నుంచి ధాన్యం సేకరించాలని కోరుతున్నామని కవిత తెలిపారు.

ఈ రెండు రాష్ట్రాలకు ఒక నీతి, ఇతర రాష్ట్రాలకు ఒక నీతి ఉండకూడదని టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. మీకు నిజాయితీ ఉంటే తెలంగాణ ఎంపీలకు మద్దతుగా వెల్ లోకి వచ్చి నిరసన తెలియజేయాలని రాహుల్‌కు సూచన చేశారు. ఒకే దేశం –ఒకే సేకరణ విధానం కోసం రాహుల్ డిమాండ్ చేయాలని కవిత సూచించారు.

ముంపు సమస్యకు SNDPతో శాశ్వతం పరిష్కారం: మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 29:నాలా పరిసర ప్రాంత ప్రజల ముంపు సమస్యకు హెచ్ఎండీఎతో శాశ్వతం పరిష్కారం లభిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నగరంలోని నాలాల అభివృద్ధి కోసం SNDP కార్యక్రమం చేపట్టిన పనుల పురోగతిపై మాసాబ్ ట్యాంక్‌లోని కార్యాలయంలో మంత్రి తలసాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. నాలాల అభివృద్ధి కోసం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో ప్రత్యేకంగా హెచ్ఎండీఎ విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఈ విభాగానికి 945 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. గత పాలకులు ఏనాడూ నాలాల అభివృద్ధి, ముంపు సమస్య పరిష్కారానికి ఎలాంటి ఆలోచన చేయలేదని ఆరోపించారు. మంజూరైన పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని అనేక ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

నాలాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం : మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 29: ఎన్నో సంవత్సరాల నుంచి నాలా పరిసర ప్రాంత ప్రజలు ఎదురొంటున్న ముంపు సమస్యకు సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఎన్‌డీపీ) తో శాశ్వతంగా పరిషారం లభించనున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో నగరంలోని పలు ప్రాంతాలలో ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద చేపట్టిన నాలాల అభివృద్ధిలపై హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ అధారిటీ చైర్మన్ సుదీర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సాయన్న, పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, ఎస్ఎన్‌డీపీ ఈఎన్సీ జియా ఉద్దిన్, సీఈ కిషన్, వసంతలు పాల్గొన్నారు.

సుమారు 50 సంవత్సరాల నుంచి నగరంలోని అనేక ప్రాంతాలలో వర్షాకాలంలో వచ్చే వరదనీటితో నాలాల పరిసర కాలనీలు ముంపునకు గురై ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తలసాని వివరించారు. పలు చోట్ల నాలాలపై ఆక్రమ నిర్మాణాలు చేపట్టగా, మరికొన్ని చోట్ల నాలాల వెడల్పు తగ్గిపోవడం వంటి కారణాలతో సాఫీగా నీరు ముందుకు సాగక వరదనీటి ముంపు సమస్య ఏర్పడుతుందని వివరించారు.

నాలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ముంపు సమస్యకు శాశ్వత పరిషారం చూపాలనే ఉద్దేశంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఎస్ఎన్‌డీపీ వ్యవస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నాలాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకు గాను 858 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు.

ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద సికింద్రాబాద్ జోన్‌లో 8, ఖైరతాబాద్ జోన్‌లో 6 మొత్తం 14 పనులు మంజూరు కాగా, పనుల పురోగతిపై ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్ట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పనులు చేపట్టడంలో ఏమైనా సమస్యలు ఎదురయితే స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి లేదా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిషారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు.

చరిత్రలో నేటినిజం

కం॥ శ్రీకెరట్టు రంగ మందున
నాకాగ్రతకలగా జయములనొందుచు భువిలో
ఆ కేరటమగు దయ శమ సుగాన–
చక్రగళ్ళు ఘంచుచుంటి "సజ్జనపింగళి"కి !!

(మార్చి 30 ప్రఖ్యాత క్రికెటర్ సజ్జన్‌సింగ్ జననం...)

–రాధశ్రీ

సెల్: 9494481210

ప్రభుత్వ దవాఖానల్లో దళితులకు 16% కాంట్రాక్టు ఏజెన్సీలు..ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 29: సీఎం కేసీఆర్ ప్రారంభించిన దళిత బంధు కేవలం కార్యక్రమమో, పథకమో కాదు, అదొక ఉద్యమం. దళితులకు డబ్బులు పంచడం మాత్రమే పరిష్కారం కాదు. సామాజిక అస్పృశ్యతను తొలగించాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 16% కాంట్రాక్టు ఏజెన్సీలను ఎస్సీలకు రిజర్వ్ చేసే ప్రక్రియను మంత్రి మంగళ వారం కోఠిలోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించారు.

TSMIDC చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, డీపీహెచ్ శ్రీనివాస్ రావు, డీఎంఈ రమేష్ రెడ్డి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, సీఎం ఓఎస్డీ గంగాధర్ తో కలిసి డ్రా ద్వారా హాస్పిటళ్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దళిత బంధు లబ్ధిదారులు సరైన యూనిట్ ఎంపిక చేసుకునేలా..ఆ యూనిట్‌ను గ్రౌండ్ చేసేలా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కరు ఒక్కో లబ్ధిదారునికి మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

దళితులు కూలి పనులకు మాత్రమే పరిమితం కావొద్దని, ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కాంట్రాక్టుల్లోనూ రిజర్వేషన్ కల్పించాలని స్వాతంత్ర్యానికి ముందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. నాడు అంబేద్కర్ కన్న కలలను నేడు సీఎం కేసీఆర్ నిజం చేశారు. గతంలో నీటిపారుదల శాఖలో జరిగే టెండర్లలో 21% ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తూ జీవో 59 విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీర్‌ది అన్నారు.

ఇప్పటికే వైన్ షాపుల్లో దళితులకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. 300కు పైగా షాపుల్లో గల్లాపెట్టె ల మీద దళితులు కూర్చున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ దవాఖానల్లో శానిటేషన్ ఉ సెక్యూరిటీ, డైట్ ఏజెన్సీల్లో 16% దళితులకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. వంద పడకల లోపు హాస్పిటల్‌ను ఒక కేటగిరిగా.. వంద పడకలకు పైగా ఉన్న హాస్పిటల్ ను మరో కేటగిరిగా విభజించాం. ఏయే హాస్పిటల్లను రిజర్వ్ చేయాలో డ్రా ద్వారా పారదర్శకంగా నిర్ణయిస్తామన్నారు. మొత్తం 56 హాస్పిటల్ లను దళితులకు కేటాయించామని వివరాలను వెల్లడించారు. వీటికి త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు.

మధ్య ప్రదేశ్‌లో పిఎమ్ఎవై-జికి చెందిన 5 లక్షల మందికిపైగా లబ్ధిదారుల 'గృహ ప్రవేశం' కార్యక్రమంలో పాలుపంచుకొన్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 29:మధ్య ప్రదేశ్ లో దాదాపు గా 5.21 లక్షల మంది ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ లబ్ధిదారుల 'గృహ ప్రవేశం' కార్యక్రమం ఈ రోజు న జరుగగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నారు. ఈ సందర్భం లో పాల్గొన్న వారి లో మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివ్ రాజ్ సింహ్ చౌహాన్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర శాసన సభ్యులు ఉన్నారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, రానున్న కొత్త సంవత్సరం విక్రమ్ సంవత్ లో 'గృహ ప్రవేశం' జరుపుకొంటున్నందుకు లబ్ధిదారుల కు అభినందనల ను తెలియజేశారు. ఇది వరకు రాజకీయ పక్షాలు అవి చెప్పుకొంటూ వచ్చిన దానికి భిన్నం గా పేదల కు పెద్ద గా ఏమీ చేయలేదు అని ప్రధాన మంత్రి అన్నారు. "ఒకసారి పేదలు గనుక సాధికారిత కు నోచుకొన్నారా అంటే అప్పుడు వారు పేదరికం తో పోరాటం జరపడం కోసం అవసరమైన సాహసాన్ని సంపాదించుకొంటారు. ఎప్పుడైతే ఒక చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం యొక్క కృషి మరియు సాధికారత పొందిన పేదల కృషి జతపడతాయో అప్పుడు ఇక పేదరికం ఓటమి పాలవుతుంది" అని ఆయన అన్నారు.

"ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లో భాగం గా నిర్మాణం జరిగిన ఈ 5.25 లక్షల ఇళ్ళు కేవలం గణాంకాలు కాదు. ఈ 5.25 లక్షల గృహాలు దేశం లోని పేదలు బలపడటానికి గుర్తింపు గా ఉన్నాయి" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. పేద ప్రజల కు పక్కా ఇళ్ళ ను సమకూర్చాలి అనేటటువంటి ఈ ప్రచార ఉద్యమం ప్రభుత్వ పథకమొక్కటే కాక, ఇది గ్రామీణ పేదల లో విశ్వాసాన్ని సంతరించాలనేటటువంటి ఒక వాగ్దానం కూడాను అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "ఇది పేదల ను పేదరంకి నుంచి బయటకు తీసుకు రావడం లో మొదటి అడుగు" అని ఆయన అన్నారు. "ఈ గృహాలు సేవ చేయాలి అనే ఒక ఉత్సాహాని కి, మరి అదే విధం గా గ్రామీణ మహిళల ను 'లక్షాధికారుల ను' చేయాలి అనేటటువంటి ఒక ప్రచార ఉద్యమాని కి అద్దం పడుతున్నాయి" అని ఆయన అన్నారు.

ఇది వరకు కొన్ని లక్షల ఇళ్ళ ను నిర్మించగా, ఈ ప్రభుత్వం ఇప్పటికే 2.5 కోట్ల పక్కా ఇళ్ళ ను అప్పగించింది, వీటిలో 2 కోట్ల ఇళ్ళు గ్రామీణ ప్రాంతాల లో ఏర్పాటయ్యాయి అని ప్రధాన మంత్రి అన్నారు. మహమ్మారి సైతం ఈ ప్రచార ఉద్యమాన్ని నెమ్మదించ లేకపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు. మధ్య ప్రదేశ్ లో ఆమోదం లభించిన 30 లక్షల ఇళ్ళ లో ఇప్పటికే 24 లక్షల గృహాల నిర్మాణం పూర్తి అయి, బైగా, సహరియా, భరియా సముదాయాల ప్రజల తో పాటు విస్తృత జనావళి కి ప్రయోజనం చేకూరింది అని ఆయన అన్నారు.

పిఎమ్ఎవై లో భాగం గా తయారైన ఇళ్ళు స్నానపు గది, సౌభాగ్య యోజన తాలూకు విద్యుత్తు కనెక్షన్, ఉజాలా పథకం లో భాగం గా ఎల్ఇడి బల్బు, ఉజ్జ్వల పథకం పరిధి లో గ్యాస్ కనెక్షన్ లతో పాటు గా హర్ ఘర్ జల్ లో భాగం గా నీటి సదు పాయం వంటి సౌకర్యాల తో ఏర్పాటు అయ్యాయి. తత్ఫలితం గా ఈ ప్రయోజనాల కోసమని లబ్ధిదారులు ఎక్కడెక్కడికో పరుగులు తీసే యాతన తప్పింది అని ప్రధాన మంత్రి అన్నారు.పిఎమ్ఎవై లో భాగం గా నిర్మించిన ఇళ్ళ లో సుమారు గా రెండు కోట్ల గృహాలు మహిళల పేరుల తో నమోదు అయ్యాయని ప్రధాన మంత్రి వివరించారు. ఈ యాజమాన్య భావన అనేది కుటుంబం లో ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం లో మహిళల ప్రాతినిధ్యాన్ని బలపరిచిందని ఆయన అన్నారు. మహిళల కు జీవించడం లో సౌలభ్యాన్ని మరియు వారి గౌరవాన్ని పెంచడం కోసం ప్రభుత్వం కంకణం కట్టుకొందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, గడచిన రెండున్నర సంవత్సరాల కాలం లో 6 కోట్ల కు పైగా కుటుంబాల కు తాగే నీటి కోసం నల్లా నీటి కనెక్షన్ లను ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.

పేద ప్రజల కు ఉచితం గా ఆహారాన్ని అందించడం కోసం 2 లక్షల 60 వేల కోట్ల రూపాయల సొమ్ము ను ప్రభుత్వం ఖర్చు పెట్టింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ పథకాన్ని రాబోయే ఆరు నెలల పాటు పొడిగించటం జరిగినందువల్ల దీని కోసం అదనం గా 80 వేల కోట్ల రూపాయల సొమ్ము ను వెచ్చించడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. లక్షిత లబ్ధిదారుల కు పూర్తి ప్రయోజనాన్ని అందించాలన్న ప్రభుత్వ వాగ్దానాని కి అనుగుణం గా 4 కోట్ల నకిలీ లబ్ధిదారుల ను రికార్డుల లో నుంచి ఏరివేయడం జరిగింది. 2014వ సంవత్సరం తరువాత అమలు చేసిన ఈ అభ్యాసం వల్ల పేదల కు వారి కి అందవలసిన ప్రయోజనం అందడం తో పాటు నిజాయతీ లోపించి నటువంటి శక్తుల వల్ల స్వాహా అవుతూ వచ్చిన సొమ్ము ను ఆదా చేయడం జరిగింది. అమృత కాలం లో కనీస సౌకర్యాల ను ప్రతి ఒక్క లబ్ధిదారు చెంతకు తీసుకు పోయేందుకు ప్రయాస సాగుతున్నది అని ప్రధాన మంత్రి వివరించారు. పథకాలు వాటి నిర్దిష్ట లక్ష్యాల ను చేరుకొనేటట్లుగా చూడాలన్న లక్ష్యాన్ని పెట్టుకోవడం ద్వారా వివక్ష కు మరియు అవినీతి కి ఎటువంటి ఆస్కారాన్ని ప్రభుత్వం ఇవ్వడం లేదని ప్రధాన మంత్రి అన్నారు.

స్వామిత్వ పథకం లో భాగం గా సంపత్తి రికార్డు ను ఖాయం చేయడం ద్వారా పల్లెల లో వ్యాపార తరహా వాతావరణాన్ని ప్రభుత్వం సడలిస్తున్నది. మధ్య ప్రదేశ్ లో, అన్ని జిల్లాల లో కలుపుకొని 50 వేల గ్రామాల లో ప్రస్తుతం సర్వేక్షణ కొనసాగుతోంది.

చాలా కాలం గా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ను వ్యవసాయాని కి పరిమితం చేయడం జరిగిందని ప్రధాన మంత్రి అన్నారు. డ్రోన్ ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో పాటు ప్రాకృతిక వ్యవసాయం వంటి ప్రాచీన పద్ధతుల ను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం గ్రామాల లో సరికొత్త దారుల ను పరుస్తోందని ఆయన అన్నారు. ఎమ్ఎస్ పి కొనుగోళ్ళ లో కొత్త రికార్డుల ను ఏర్పరచినందుకు మధ్య ప్రదేశ్ ప్రభుత్వాన్ని మరియు ముఖ్యమంత్రి ని ఆయన అభినందించారు. మధ్య ప్రదేశ్ రైతులు పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 13 వేల కోట్ల రూపాయల ను అందుకొన్నారని ప్రధాన మంత్రి అన్నారు.

రాబోయే కొత్త సంవత్సరం లో 75 అమృత సరోవరాల (సరస్సుల ను ప్రతి జిల్లా లో నిర్మించాలి అంటూ ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. ఈ సరస్సు లు కొత్త గా, పెద్దవి గా ఉండాలి అని ఆయన సూచించారు. దీని కోసం ఎమ్ఎస్ఆర్ఇజిఎ నిధుల ను వినియోగించుకోవచ్చు. మరి ఇది భూమి కి, ప్రకృతి కి, చిన్న రైతుల కు, మహిళల కు, చివరకు పశు పక్ష్యాదుల కు కూడాను ఎంతో ఉపయోగకరం గా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ దిశ లో పాటుపడవలసింది గా ప్రతి ఒక్క రాష్ట్ర ప్రభుత్వాని కి, స్థానిక సంస్థల కు మరియు పంచాయతీల కు ఆయన విజ్ఞప్తి చేశారు.

నాలా అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మార్చి 29:కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపడుతున్న నాలా పనులను శాసనసభ్యులు వివేకానంద గౌడ్ తో కలిసి మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ ఫాక్స్ సాగర్ సర్ ప్లస్ నాలా, చెరువు పునరుద్ధరణ, ఫాక్స్ సాగర్ తూము నుండి కెమికల్ నాలా వరకు, కోల్ కాలువ నుండి వయా వెన్నెలగడ్డ చెరువు మీదుగా కెమికల్ నాలా వరకు రూ. 95 కోట్ల వ్యయంతో చేపట్టే నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల మూలంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాలా అభివృద్ధి పనులను మొదటి దశలో రూ. 858 కోట్ల వ్యయంతో 60 పనులలో 37 పనులు జిహెచ్ఎంసి పరిధిలో మరో 23 పనులు జిహెచ్ఎంసి చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో చేపట్టగా అన్ని పనులు వివిధ అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో వరద వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, నాలా అభివృద్ధి పునరుద్ధరణ పనులు మే మాసం వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాలా పనులు జరుగుతున్న నేపథ్యంలో అందరూ సహకరించాలని, ఆస్తులు కోల్పోయిన వారికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు. గత సంవత్సరంలో కురిసిన వర్షాలు, వరదల వల్ల ఎన్నో ఇబ్బందులకు గురైన విషయం అందరికీ తెలుసునని, శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో ఏజెన్సీ లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు కృషి చేయాలని, ఏదైనా సమస్య ఎదురైతే తమకు తెలియజేస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు వివేకానందగౌడ్, జోనల్ కమిషనర్ మమత, కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

ప్రగతి భవన్ జనహితలో శుభకృత్ ఉగాది వేడుకలు

హైదరాబాద్, మార్చి 29: తెలుగు నూతన సంవత్సరం శుభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఏప్రిల్ 2వ తేదీన ప్రగతి భవన్‌లోని జనహితలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. శుభకృత్ నామ నూతన సంవత్సర వేడుకల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్కేఆర్ భవన్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అధర్ సిన్హా, అర్వింద్ కుమార్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ అనిల్ కుమార్, జలమండలి ఎండీ దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరాది శుభకృత్ ఉగాది వేడుకలు ప్రగతి భవన్‌లోని జనహితలో ఏప్రిల్ 2న ఉదయం పదిన్నరకు ప్రారంభమవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో వేదపండితుల ఆశీర్వచనం అనంతరం బాచుపల్లి సంతోష్ కుమార్ శర్మచే పంచాంగ పఠనం ఉంటుందని తెలిపారు. వేదపండితులకు ఉగాది పురస్కారాలు అందజేసిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశం ఉంటుందని ఆయన తెలిపారు.

అదేరోజు సాయంత్రం ఆరున్నరకు రవీంద్ర భారతిలో కవిసమ్మేళనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధిత శాఖలు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తాయని తెలిపారు. ఉగాది ఉత్సవాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సహా ఇతర ప్రజాప్రతినిధులు, హైదరాబాద్ లోని కార్పొరేటర్లను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.

మరో రెండు, మూడు రోజులు భానుడి భగ భగలు..

హైదరాబాద్, మార్చి 29: వచ్చే రెండు, మూడు రోజుల్లో వేసవి తాపం మరింత పెరిగే అవకాశం ఉందని ఇక్కడి వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో రాష్ట్ర ప్రజలు ఉడికిపోతుంటే మరో రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మార్చి నెల మొదటి వారంలోనే రాష్ట్రంలో ఎండవేడిమి పెరిగింది. మొదటి రెండో వారాల్లో ఉష్ణోగ్రత పెరిగినా.. నెల చివరిలో మాత్రం తారాస్థాయికి చేరింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా వచ్చే రెండు, మూడు రోజుల్లో మరో 3 డిగ్రీల వరకు వేడి పెరగవచ్చని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

భానుడి ప్రతాపం ఇప్పుడే తీవ్రతరం కావడంతో ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. అత్యధిక ప్రాంతాల్లో ఉదయం 10 గంటలకే సూరీడు ప్రజలను గడగడలాడిస్తున్నాడు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు మంట పుట్టిస్తున్నాడు. పాఠశాలలు, కార్యాలయాల్లోని ఉద్యోగులు, దుకాణాల్లోని వ్యాపారులు ఎండవేడిమితో సతమతమవుతున్నారు.

తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఏపీ సీఎం జగన్

అమరావతి, మార్చి 29:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కోడ్ ఉల్లంఘన కేసును కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. 2014లో జగన్ పై కోడ్ ఉల్లంఘన కేసు నమోదైంది. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని సీఎం జగన్ కు ప్రజాప్రతినిధుల కోర్టు సమన్లు పంపడంతో సీఎం జగన్ హైకోర్టును ఆశ్రయించారు. జగన్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. ప్రజా ప్రతినిధుల కోర్టు విచారణకు ఏప్రిల్ 26 దాకా హాజరు కాకుండా ఉండేలా జగన్‌కు వెసులుబాటు కల్పించింది.

లుంబిని టెక్నో హై స్కూల్
మరియు
పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీ శుభకృత్ నామ ఉగాది కవిసమ్మేళనం
మరియు
శ్రీ శుభకృత్‌నామ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం

తేది : 30-03-2022 సమయం : సా॥ 4 గం॥లకు
వేదిక : లుంబిని హై స్కూల్, టీచర్స్ కాలనీ, మహబూబ్‌నగర్.

సభాధ్యక్షులు
గౌ॥ శ్రీ కె. లక్ష్మణ్ గౌడ్ గారు డైరెక్టర్, లుంబిని టెక్నో హై స్కూల్

ముఖ్య అతిథి
గౌ॥ శ్రీ జూలూరి గౌరీశంకర్ గారు చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి

విశిష్ట అతిథి
గౌ॥ శ్రీమతి స్వర్ణసుధాకర్ రెడ్డి గారు చైర్మన్, జిల్లా పరిషత్, మహబూబ్‌నగర్

గౌరవ అతిథి
గౌ॥ శ్రీ వి. మనోహర్ రెడ్డి గారు ప్రముఖ న్యాయవాది, మహబూబ్‌నగర్

ఆత్మీయ అతిథి
గౌ॥ శ్రీ కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు కాళోజీ పురస్కార గ్రహీత

పురస్కార గ్రహీతలు
డా॥ కె. బాలస్వామి గారు
డా॥ మాడ పుష్పలత గారు

సమన్వయం : డా॥ భంపల్లి శ్రీకాంత్ గారు, అధ్యక్షులు, పాలమూరు సాహితి

విద్య సమాజపు సర్వరోగ నివారిణి కావాలి

(యునెస్కో సౌజన్యంతో 'ఇంటర్నేషనల్ కమీషన్ ఆన్ ది ఫ్యూచర్ ఆఫ్ ఎడ్యుకేషన్' సమర్పించిన నివేదిక ఆధారంగా)

గత 75-ఏండ్లుగా ఐక్యరాజ్యసమితి ముఖ్యశాఖగా యునిస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషన్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విద్య సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, ప్రపంచ శాంతి, అసమానతలు లేని సుస్థిరాభివృద్ధి లాంటివి విద్యతోనే సుసాధ్యం అవుతాయని భావించి 2019లో యునెస్కో స్థాపించిన 'ఇంటర్నేషనల్ కమీషన్ ఆన్ ది ఫ్యూచర్స్ ఆఫ్ ఎడ్యుకేషన్' కమిటీ రెండేళ్ల పాటు సుదీర్ఘ అధ్యయనం చేసి 'విద్య ఒక నూతన సామాజిక ఒప్పందం (ఏ న్యూ సోషియల్ కాంట్రాక్ట్ ఫర్ ఎడ్యుకేషన్)' పేరుతో నివేదికను ఇటీవల విడుదల చేసింది. ఈ నివేదిక తయారీలో దాదాపు ఒక మిలియన్ పౌరులు, పలు దేశాల ప్రభుత్వాలు, సంస్థలు, సంఘాలు, పౌరసమాజాల అభిప్రాయాలను సేకరించి విశ్లేషించారు. భవిష్యత్తు తరాలకు జరుగబోయే సామాజిక అన్యాయాలకు సరైన సమాధానాలను విద్య మాత్రమే ఇవ్వగలదని, 'విద్య సమాజ సర్వరోగ నివారిణి' అని నివేదిక అభిప్రాయపడింది. ప్రపంచ మానవాళితో పాటు భూగ్రహాలకు కూడా ప్రమాదం పొంచి ఉంది. కరోనా మహమ్మారి మన బలహీనతలను, పరస్పర అనుసంధానాల పరిమితులను బహిర్గత పరిచింది. కరోనా అకాలంలో విశ్వవ్యాప్తంగా 1.6 బిలియన్ల విద్యార్థులు బడులకు దూరమైనారు. గత చరిత్ర గుణపాఠాల పునాదులుగా భవిష్యత్ విద్యావిధానాలను సత్వరమే మార్చుకుంటూ ముందడుగు వేయాలి. ఇప్పటి వరకు నెరవేరని వాగ్దానాలను సాకారం చేసుకుంటూ పిల్లలు, యువత, పెద్దలకు జీవితకాలం విద్య అందుబాటులో ఉండేలా, సుస్థిరాభివృద్ధి దిశగా మానవాళి సమన్వయంతో సాగాలి. నేడు నెలకొన్న అన్యాయాలకు సరైన సత్వర మరమ్మత్తులు చేస్తూ భవిష్యత్ తరాల నిర్మాణం జరగేలా 'విద్య ఒక సామాజిక ఒప్పందం'గా రూపాంతరం చెందాలని నివేదిక ప్రధానంగా విశ్లేషించింది.

ప్రపంచం నేడు అతి ముఖ్య మలుపున నిలబడింది. డిజిటల్ యుగం భూమిని కుగ్రామంగా మార్చేసింది. దేశ సరిహద్దులు గీతలుగానే మిగిలలి పోతున్నాయి. విద్య అంతర్జాతీయ విహంగ వాహనం అయ్యింది. మానవ సమాజంతో పాటు భూగ్రహం కూడా సంక్షోభపు అంచున నిలబడింది. మానవాళి ఆనాదిగా పలు సమస్యలతో సంసారాలు చేస్తున్నారు. మన విద్యా విధానం ఈ ప్రధాన సమస్యలకు నేటికి పూర్తిగా సమాధానాలు చూపలేక పోయింది. వర్తమాన, భవిష్యత్తు తరాల సుఖజీవన బాధ్యత మనందరి మీద ఉంది. సమస్యల సాధనలో మానవ అపార శక్తి, వనరులు పరిపూర్ణంగా వినియోగపడడం లేదు. 2050 నాటికి మానవాళి శాంతియుత జీవనానికి నూతన విద్య మార్గదర్శనం చేయాలి. మానవ సమాజ పరివర్తనానికి విద్య ప్రధాన సామాజిక ఒప్పంద సాధనం కావాలి. సామాజిక న్యాయం, పరస్పర మర్యాద, మానవ గౌరవం, సాంస్కృతిక వైవిధ్య విలక్షణతలతో పాటు వివక్ష లేని సమాజ స్థాపనకు విద్య ఒక సామాజిక ఒప్పందంగా ఉపకరించాలి. నీతి పరిరక్షణ, మానవాళి అన్యోన్యత, సంఘీభావాలను విద్య సృజించాలి. అందరం కలిసి భూమిని నందనవనంగా మార్చగలిగే శక్తియుక్తులను విద్య అందించాలి. గురువులు సమాజ మేధో నిర్మాతలుగా విజ్ఞానం, వివేకం, ఆవిష్కరణ, సుస్థిరాభివృద్ధి మార్గాలను చూపిస్తూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, పర్యావరణ న్యాయాలను అందించాలి.

'మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆన్ హుమన్ రైట్స్)'లోని ఆర్టికిల్-26 ప్రకారం అందరికి 'విద్య హక్కు' కల్పించబడిందని గుర్తు చేసిన నివేదిక నేడు 'జీవితకాలపు నాణ్యమైన విద్య హక్కు' కావాలని, విద్య ఒక సామాజిక ఒప్పందంగా అన్ని సమస్యలకు పరిష్కారాలు చూపేలా ఉండాలని భావించింది. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సమాచార, సంస్కృతి, వైజ్ఞానికశాస్త్ర హక్కులతో కూడిన నవ్య విద్యావిధానం కావాలని కాంక్షిస్తున్నది. ప్రజా ప్రయత్నం, క్షేమ సమాజ స్థాపనకు విద్య బలోపేతం కావాలి. సామాజిక ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు, జీవవైవిధ్య విధ్వంసం లాంటివి ఇలాగే కొనసాగితే ప్రాణికోటితో పాటు ధరణి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని గమనిస్తూ నాణ్యమైన విద్య అందేలా సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఏ ఆధునిక పోకడ శాశ్వతం కాదని (నో ట్రెండ్ ఈజ్ ఫైనల్), మార్పు అనివార్యమని తలచి విద్యావిధానాలను సత్యమనంగా మార్చుకోవాలి. కార్బన్ ఉద్గారకాలను తగ్గించుకుంటూ హరిత ఆర్థిక విధానాలను నేర్చుకోవాలి. వివక్ష, అన్యాయ అరాచకాలు లేని భూవాతావరణాలను నెలకొల్పాలి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవాలను సుస్థిర మార్పుల దిశగా వినియోగించుకోగలిగే విద్య కావాలి. సమస్త మానవాళికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించగలిగే నాణ్యమైన విద్యను ప్రోత్సహించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విజ్ఞానం, ప్రపంచాల మధ్య అవినాభావ సంబంధాలు, వినూత్న ఆలోచనలను ఇవ్వగలిగే సామాజిక ఒప్పందంగా విద్య రూపాంతరం చెందాలి.

సమన్వయం, సహకారం, సంఘీభావం అనబడే సూత్రాలకు బోధనాశాస్త్రం కట్టుబడి ఉండాలి. పక్షపాతం, హాని, విభజన భావాలను పాతరేయాలి. పాఠ్యాంశాల్లో పర్యావరణ సంబంధమైన, అంతర్ సాంస్కృతిక, బహుశాఖల (మల్టీడిసిప్లినరీ) విద్యాంశాలకు ప్రాధాన్యం కల్పించాలి. సామాజిక, విద్యా పరివర్తనాల బోధనలకు ఉపాధ్యాయున్ని కేంద్ర బిందువును చేయాలి. అసమానతలను పాతరేస్తూ అన్నివర్గాల ప్రజలకు సహకారం, సమన్వయం, సమన్యాయం, సుస్థిరాభివృద్ధి, సమాన అవకాశాలను అందించే కేంద్రాలుగా విద్యాసంస్థలు నిలబడాలి. విద్య జీవితకాలం సన్మార్గంలో నడిపించగలిగే ఉత్తమ సాధనం కావాలి. కాలానుగుణంగా పరిశోధనలు, ఆవిష్కరణలు కొనసాగాలి. ప్రపంచ సంఘీభావం, అంతర్జాతీయ సమన్వయాలను బలపరిచే విద్య కావాలి. నూతన సామాజిక ఒప్పందమైన విద్యను అన్ని విశ్వవిద్యాలయాలు , ఉన్నత విద్యాసంస్థలు చురుకుగా బోధించే బాధ్యతను తీసుకోవాలి. భవిష్యత్ అవసరాలకు తగిన విద్యను బలోపేతం చేయడంలో పిల్లలు, యువత, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, క్రియాశీలురు, ఉద్యోగులు, సాంస్కృతిక మత పెద్దలు, పౌరసమాజాలు తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. యునిస్కో నివేదికను ఆచరణలో పెడుతూ, మన రాబోయే తరాల భవిష్యత్తును కొత్త కోణంలో ఆవిష్కరించగల సామాజిక ఒప్పందంగా నాణ్యమైన విద్యను మార్చు కుంటూనే, విభేదాలు, విధ్వంసాలు, కాలుష్యాలు, అసమానతలు, అవిద్య లేని మాన వాళిని నిర్మించు కుందాం, సమసమాజ స్థాపనకు సుస్థిర అడుగులు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సార్వత్రిక సమ్మెలో తెలంగాణ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్

కరీంనగర్ , మార్చి 29: (నేటినిజం ప్రతినిధి): ఆల్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ జెఎసి పిలుపు మేరకు సోమవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గీతాభవన్ సర్కిల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిగిన డీజిల్..పెట్రోల్ ధరలు తగ్గించాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు మంజూరు చేయాలని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రైవేటు ఫైనాన్సియర్ల వేధింపుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ అష్టల్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా పాష, ట్రెజరర్ మహ్మద్ నాహీద్, ఆర్గనైజర్ సాధిక్, జాయింటు సెక్రటరీ శ్రీకర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు సందీప్, కరీంనగర్ పట్టణ ఇంఛార్జ్ లు అర్బాజ్, సంపత్ రెడ్డి, రూరల్ మండల ఇంచార్జి గోపాల పూర్ణ చందర్, సభ్యులు,అంజిరెడ్డి, జంగ అంజయ్య, కన్నయ్య, రామిరెడ్డి, గడ్డం సంపత్, సంపత్, రిలయన్స్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల,మార్చి 29:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ మండలం సంకెపల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో సోమవారం తెరాస సీనియర్ నాయకులు శ్రీ ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఏనుగు మనోహరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో కుటుంబసభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏనుగు మనోహర్ రెడ్డిని ప్రత్యేక దర్శనం కల్పించిసన్మానించారు.ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

మార్చి 30న నీతి ఆయోగ్ కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ మరియు స్టోరేజీ (సీసీయుఎస్) పై కార్యశాల

న్యూఢిల్లీ, మార్చి 29:నీతి ఆయోగ్ 30 మార్చి 2022న కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ మరియు స్టోరేజ్ (సీసీయుఎస్) అంశం పై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ కుమార్, సభ్యులు డాక్టర్ వీకే సరస్వత్, సీఈవో అమితాబ్ కాంత్, ప్రధానమంత్రి సలహాదారు అమిత్ ఖరే, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ కె విజయ్ రాఘవన్, భారత ప్రభుత్వ కార్యదర్శులు, చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తారు.

పీఎస్‌యులు మరియు జాతీయ మరియు అంతర్జాతీయ కంపెనీల సీనియర్ అధికారులు ఇందులో పాల్గొననున్నారు. మన దేశపు వాతావరణ లక్ష్యాలను సాధించడంలో పీపీయుఎస్ యొక్క ముఖ్యమైన పాత్రను నీతి ఆయోగ్ గుర్తించింది. ఇటీవల, వాతావరణ మార్పుపై అంతర్-ప్రభుత్వ ప్యానెల్ యొక్క అధ్యయనాలు మన ఆర్థిక వ్యవస్థను వేగంగా డీకార్బనైజ్ చేయడానికి కార్బన్ క్యాప్చర్ క్లిష్టమైన ప్రాముఖ్యతను చూపించాయి. పారిశ్రామిక ఉద్గారాల కోసం ఈ రోజు చాలా ముఖ్యమైనది, ఇది అవసరమైన శ్రద్ధను పొందలేదు.

వాతావరణం నుండి నికర-సున్నా కార్బన్ ఉద్గారాలు, బహుశా, మరింత పెద్ద పాత్రను పోషిస్తాయి-ఈనాటి చమురు పరిశ్రమ కంటే రెండు రెట్లు పెద్ద కొత్త పరిశ్రమను సృష్టించే అవకాశం ఉంది. జీరో కార్బన్ ఎకానమికి తక్షణ పరివర్తన కోసం సీసీయుఎస్ ఒక ముఖ్యమైన అత్యావశ్యకం తదనుగుణంగా ప్రభుత్వం తన 2070 నికర జీరో నిబద్ధతను అందించడానికి ఇది చాలా అవసరం. నీతి ఆయోగ్ యొక్క వర్క్‌షాప్ భారతదేశానికి వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రారంభించడంలో సీసీయుఎస్ పాత్ర గురించి చర్చించడానికి ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల నాయకులు మరియు విద్యావేత్తలను ఒకచోట చేర్చుతుంది.

భారతదేశం పునరుత్పాదక ఇంధన వ్యయాన్ని గణనీయంగా తగ్గించడంలో విజయవంతమైంది - శ్రీ గోయల్

న్యూఢిల్లీ, మార్చి 29:కేంద్ర వాణిజ్యం పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ జౌళి శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు అభివృద్ధి చెందిన దేశాలతో ఆచరణాత్మక వాతావరణ నిధుల కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

ఈరోజు దుబాయ్‌లో జరిగిన 'ఇన్వెస్టోపియా- ఎమర్జింగ్ మార్కెట్స్: ఫ్రం ఫ్రంట్‌లైన్స్ టు ఫ్రంట్‌లైన్స్' ప్లీనరీ సెషన్‌లో మంత్రి ప్రసంగిస్తూ, ప్రపంచంలోని వర్ధమాన మార్కెట్లు తమను తాము స్థిరంగా బలోపేతం చేసుకుంటున్నప్పటికీ, లక్ష్యాలను చేరుకోవాలంటే, అది తప్పక ఆచరణాత్మక నిధుల పరిష్కారాల ద్వారా అభివృద్ధి చెందిన దేశాల మద్దతు వల్లే సాధ్యమవగలదని చర్యలో అసమానతలను ధ్వజమెత్తిన ఆయన, వాతావరణ మార్పుల విషయానికి వస్తే వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడంలో బాధ్యతాయుతమైన ప్రభుత్వాలు విజయం సాధిస్తాయని అన్నారు.

2014 డి, భారతదేశం నిర్మాణాత్మక సంస్కరణలు ప్రక్రియను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తోంది మరింత లౌకిక వృద్ధి కోసం ఎక్కువ విదేశీ మారక నిల్వలను కూడబెట్టడం ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించే చర్యలు తీసుకుంటుందని శ్రీ గోయల్ చెప్పారు. గత 6-7 సంవత్సరాలు తాగునీరు, విద్యుత్తు, వంట గ్యాస్, ఆరోగ్య సంరక్షణ తదితర ప్రాథమిక సౌకర్యాలు పెంపొందించడం ద్వారా ప్రజల జీవితాలను మెరుగుపరచడంపై అనేక కార్యక్రమాలు దృష్టి సారిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఒకవైపు ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తూనే, మరోవైపు ఇంధన భద్రతతోపాటు ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరుస్తోందని మంత్రి తెలిపారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన కార్యక్రమాన్ని కలిగి ఉంది పునరుత్పాదక ఇంధన ధరను గణనీయంగా తగ్గించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది..

భారతదేశం సంక్షోభాన్ని సకాలంలో గుర్తించి దానిని అవకాశంగా మార్చుకోగలిగిందని శ్రీ గోయల్ అన్నారు. మహమ్మారి సమయంలో ప్రాణాలను రక్షించడంపై దృష్టి సారించిన రాష్ట్రాలు తమ ఆర్థిక వ్యవస్థలను కూడా కాపాడుకున్నాయని మంత్రి గమనించారు. భారతదేశం తీసుకున్న పూర్తి లాక్‌డౌన్ సాహసోపేతమైన అడుగు, త్రైమాసికంలో విషయాలను కష్టతరం చేసినప్పటికీ, శీఘ్ర ఆర్థిక పునరుద్ధరణ స్థిరీకరణతో దీర్ఘకాలంలో ప్రయోజనకరంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

స్వదేశీ వ్యాక్సిన్‌లతో భారతదేశం సాధించిన విజయం గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో, "భారతదేశం ఒక స్వయం-విశ్వాస కార్యక్రమాన్ని ప్రకటించింది, దానితో ఇది విదేశీ వ్యాపారానికి తలుపులను మూసివేయలేదు, పైగా మరింత అర్థవంతమైన అంతర్జాతీయ విపణి అనుకూలతకు దారితీసింది" అన్నారు.

కోవిడ్ సమయంలో, భారతదేశం ఎన్నడూ లేని విధంగా అత్యధిక విదేశీ పెట్టుబడులను పొందింది, అత్యధిక సరుకుల ఎగుమతులు మన సేవా ఎగుమతుల్లో 250 బిలియన్ల వద్ద పునరుద్ధరణను సాధించింది, ఇది ఇప్పటివరకు ఎన్నడూ లేనంత అత్యధిక సంఖ్య కంటే దాదాపు 20 శాతం ఎక్కువ. ప్రభుత్వ పెట్టుబడులపై భారతదేశం ఆసక్తికర దృష్టిని ఎత్తిచూపిన మంత్రి, బడ్జెట్ 2022 పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించిందని అన్నారు.

భారతదేశం అరబ్ దేశాల వంటి భాగస్వాములతో కలిసి పని చేస్తోందని, చర్చల ప్రారంభం నుంచి ముగింపు వరకు 88 రోజుల తక్కువ వ్యవధిలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (అఇఖం)పై సంతకం చేసిందని శ్రీ గోయల్ చెప్పారు. భారతదేశం-అరబ్ దేశాల నడుమ సిఇపిఎ మధ్యంతర ఒప్పందం కాదని, ఇది సమగ్రమైనది, ఇది నిజంగా న్యాయమైన, సమానమైన సమతుల్యమైన అని ఆయన అన్నారు. నియమాల ఆధారిత వ్యవస్థ, ఈక్విటీ పారదర్శకతను విశ్వసించే దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించాలని, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అనుసరించాలని భారతదేశం కోరుకుంటోందని మంత్రి నొక్కి చెప్పారు.

ఈ ఏడాది తొలి 2 నెలల్లోనే 13 స్టార్టప్‌లు దిగ్గజ సంస్థలుగా మారాయని, దేశంలోని యువత సవాళ్లను ఎదుర్కొనేలా ఎదుగుతున్నదనడానికి ఇది నిదర్శనమని మంత్రి అన్నారు.

శ్రీ గోయల్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఈ రోజు చాలా స్థితిస్థాపకంగా ఉన్నాయని ఒకరికొకరు మద్దతు ఇచ్చే దేశాల మధ్య భాగస్వామ్యాలు సృష్టించబడ్డాయి. ప్రజల జీవితాలను కాపాడుతూ ఖర్చులను తగ్గించడం ద్వారా కొత్త సాంకేతిక దేశాలకు సహాయపడడం ఆయన గమనించారు.

ప్రజల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో భారతదేశం సాధించిన విజయాల గురించి మంత్రి మాట్లాడుతూ, 2019 నాటికి, 4 సంవత్సరాల వ్యవధిలో, భారతదేశంలో 600,000 బేసి గ్రామాల్లో ప్రతిదానికి విద్యుత్తును తీసుకురావడంలో ప్రభుత్వం విజయం సాధించిందని అన్నారు. భారతదేశం ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది, ప్రతి భారతీయునికి ఆహారం ఇవ్వడానికి మాత్రమే కాదు, ఇతర దేశాలకు అవసరమైన సమయాల్లో కూడా ఆహారం ఇవ్వడానికి సరిపోతుందని, మంత్రి చెప్పారు

ప్రపంచంలోనే అతిపెద్ద అంకుర పరిశ్రమల గమ్యంగా మారడమే భారతదేశ లక్ష్యం: శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, మార్చి 29:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు మాట్లాడుతూ మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద అంకురసంస్థలు వ్యవస్థగా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

జంఇలోని అబుదాబిలో 'గేట్‌వే టు గ్రోత్ - రౌండ్‌టేబుల్ ఆన్ ఇండియన్ అంకురసంస్థలు ఎకోసిస్టమ్' అనే అంశంపై జరిగిన సెషన్‌లో శ్రీ గోయల్ మాట్లాడుతూ, "ఈ రోజు మనం మూడవ అతిపెద్ద అంకురసంస్థలు ఎకోసిస్టమ్, అయితే ప్రపంచంలోనే నంబర్ వన్ అంకురసంస్థలు డెస్టినేషన్ కావాలనేది మా ఆకాంక్ష. అంకురసంస్థలు ఆలోచన భారతదేశపు కలలను ఆకర్షించింది. అంకురసంస్థలు పరిశ్రమ ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ భారతదేశానికి కొత్త దిశను చూపిస్తూ కొత్త ఊపందుకుంటున్నది.

సెషన్‌కు జంఇ రాష్ట్ర వ్యవస్థాపకత, చిన్న, మధ్య తారా పరిశ్రమల మంత్రి అహ్మద్ బెల్‌హౌల్ అల్ ఫలాసి (వర్చువల్), అంతర్జాతీయ వాణిజ్య మంత్రి డాక్టర్ థానీ జేయూడీ, అబుదాబి ఆర్థిక అభివృద్ధి విభాగం చైర్మన్ మొహమ్మద్ అల్ షరాఫ్ సహ అధ్యక్షత వహించారు. ంఇఉఓ, ంఇఖీ, ముబదల, మస్కర్, అడియో, ంఇ రెసిడెంట్స్ ఆఫీస్, ఉ42, హబ్71, అర్జెంట్ అడ్వైజరీ , చిమేరా పెట్టుబడుల సంస్థతో పాటు ఇతరుల ప్రతినిధులు కూడా సెషన్‌లో పాల్గొన్నారు.

శ్రీ గోయల్ మాట్లాడుతూ, "భారతదేశం స్టార్టప్‌ల కోసం ఒక ప్రత్యేకమైన 'జుగల్‌బందీ' లేదా పెట్టుబడిదారులు వ్యవస్థాపకుల మధ్య కలయికతో సమతుల్య ఫలితాన్ని పొందడానికి అందరికి విజయం-విజయం పరిష్కారాన్ని సాధించడానికి ఉత్తమ వ్యవస్థలను అందిస్తుంది. నేను దుబాయ్ ఎక్స్‌పో నుండి అద్భుతమైన ప్రతిస్పందనను చూశాను, ఇక్కడ మా స్టార్టప్‌లు ఆర్థిక వనరులను పెంచుకోవడానికి, అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడానికి ఏంజెల్ పెట్టుబడులను పొందే అవకాశాన్ని పొందాయి. ఈ అంశాలన్నీ అరబ్ దేశం, భారతదేశం బలమైన స్నేహ బంధాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి."అన్నారు

ఇండియా పెవిలియన్ కింద, ఇండియా ఇన్నోవేషన్ హబ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఇండియన్ స్టార్టప్‌లను ప్రోత్సహించడాన్ని మంత్రి అభినందించారు. "ఎక్స్‌పో2020 దుబాయ్‌లో తమ ఆవిష్కరణలను ప్రదర్శించిన 700 స్టార్టప్‌లు భవిష్యత్తు కోసం కొత్త అవకాశాలు ఆలోచనలతో సుసంపన్నం అయ్యాయని నేను ఆశిస్తున్నాను. ఆవిష్కరణలు భవిష్యత్ సాంకేతికతలు భారతదేశం యుఎఇల మధ్య ఈ చారిత్ర వ్యాపార వృద్ధికి శక్తినిస్తుందని మేము ముందుకు సాగుతున్నప్పుడు రెక్కలు తీసుకుంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, "అని మంత్రి తెలిపారు.

స్టార్టప్‌లు ప్రయోగాలు చేయడం, విఫలం కావడం, వారి అనుభవాల నుంచి నేర్చుకోవడం అవసరమని ఆయన అన్నారు. "అంకురసంస్థలు ప్రపంచంలోని మీ అందరినీ మరింత దూరం వెళ్లి అంకురసంస్థల కథనాన్ని అన్ని మారుమూల ప్రాంతాలకు, గ్రామాలు, చిన్న పట్టణాలు, ఈశాన్య భారతదేశం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లాలని నేను కోరుతున్నాను" అని శ్రీ గోయల్ తెలిపారు.

స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రపై మంత్రి మాట్లాడుతూ, స్టార్టప్‌లకు అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను అందించడం భారతదేశం లక్ష్యం అని మంత్రి చెప్పారు.

"మేము ఇటీవల జంఇతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలు (అఇఖం) ఖరారు చేసాము, ఇది ద్వైపాక్షిక వాణిజ్యం, వ్యాపారం నుంచి వ్యాపారానికి ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశాలు అన్వేషిస్తుందని భావిస్తున్నారు. సుస్థిరత, అంతరిక్షం, అంతరిక్ష సాంకేతిక, కనెక్టివిటీ, ంఎ, డేటా అనలిటిక్స్, 5ఉ, మెటావర్స్ మొదలైన అంశాలు మేము ఈ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళతామని నేను మీకు హామీ ఇస్తున్నాను." అని అన్నారు మంత్రి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియన్ల మంది ప్రజలకు మెరుగైన భవిష్యత్తును అందించడంలో యుఎఇ-భారత భాగస్వామ్యం ఒక ముఖ్యమైన పాత్రను పోషించడానికి ఉద్దేశించింది అని శ్రీ గోయల్ అన్నారు. "ఇది 21వ శతాబ్దానికి నిర్వచించే భాగస్వామ్యం అవుతుంది" అని మంత్రి తెలిపారు.

చెన్నూరు స్కూల్స్‌ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా - మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మార్చి 29:విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం కేసీఆర్ ఆ రంగాలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బడులను బాగు చేయాలని, విద్యార్థులకు ఉచితంగా విద్య అందచేయాలని సీఎం సంకల్పించారని మంత్రి అన్నారు. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయించారని, ఇందులో భాగంగా ఎంపిక చేసిన స్కూల్స్‌లో ఆధునీకరణ పనులు మొదలయ్యాయని చెప్పారు. మూడు విడతలుగా మొత్తం పాఠశాలలను బాగు చేయాలని నిర్ణయించామన్నారు. మొదటి విడతగా ఎంపిక చేసిన పాఠశాలలను బాగు చేసే బాధ్యతను ప్రభుత్వంతోపాటు పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అంతా కలిసి కృషి చేయాలన్నారు. తన వంతుగా చెన్నూరు పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు.

చేపల వేటకు వెళ్లి గల్లంతైన దంపతుల మృతదేహాలు లభ్యం

అమరావతి, మార్చి 29:కర్నూలు జిల్లా వెలుగోడు రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లిన దంపతులిద్దరు మృతి చెందారు. నిన్న చేపల వేటకు వెళ్లిన వీరి పుట్టి ఈదురుగాలుల కారణంగా బోల్తా పడి గల్లంతయ్యారు. నిన్న గజ ఈతగాళ్ల సహాయంతో గాలించినా ఫలితం కనపించలేదు. ఈ రోజు కొంత దూరంలో దంపతుల మృతదేహాలు అక్కన్న, జయలక్ష్మి లభ్యమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. పుట్టి మునిగి గల్లంతైన దంపతులు అంకన్న(28), జయలక్ష్మి(24)లకు ఇద్దరు చిన్నపిల్లలున్నారు. రిజర్వాయర్ లో గల్లంతైన వారి కోసం. 50 మంది మత్స్యశాఖ సిబ్బందితో ప్రత్యేకంగా గాలించడంతో మృతదేహాలు లభ్యమైనట్లు

చలివేంద్రంను ప్రారంభించిన నగర డిప్యూటీ మేయర్

హైదరాబాద్, మార్చి 29:మంగళవారం తార్నాకలోని కిమ్టా కాలనీ వద్ద ప్రఫుల్ల మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రం చల్లని తాగునీరు, చల్లని మజ్జిగ శిబిరాన్ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, ంచిచిం కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు నిర్మల, సభ్యులు సులోచన, లక్ష్మి, సుప్రియ, లతా, గంగ భవాని, కళావతి, ఇంద్ర, భవాని, రమాదేవి, విద్య శ్రీవాస్తవ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

తిరుపతి, మార్చి 29:: చంద్రగిరి శ్రీ కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా ఏప్రిల్ 9న సాయంత్రం 6.00 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 10 నుంచి 19వ తేదీ వరకు శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఏప్రిల్ 10న శ్రీరామనవమి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. అదేరోజు ఉదయం 7 నుంచి 7.45 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహిస్తారన్నారు. చంద్రగిరి, పరిసర ప్రాంతాల భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

2న ఉగాది ఆస్థానం, ఏప్రిల్ 5న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 14న సాయంత్రం శ్రీ కోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని చెప్పారు. ఏప్రిల్ 16న ఉదయం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. భక్తులు రూ.750/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొన వచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో సుబ్రమణ్యం, సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అసోం, మేఘాలయ సరిహద్దు వివాదానికి తెర- 50 ఏళ్లుగా నలుగుతున్న వివాదం

న్యూఢిల్లీ, మార్చి 29:అసోం, మేఘాలయ మధ్య 50 ఏళ్లుగా నలుగుతున్న సరిహద్దు వివాదానికి తెర పడింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో ఇరు రాష్ట్రాల మధ్య ఈ అంశంపై ఓ చారిత్రక ఒప్పందం కుదిరింది. అసోం సీఎం హిమంత విశ్వ శర్మ, మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా మంగళవారం కేంద్ర హోంమంత్రి సమక్షంలో ఈ చారిత్రక ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర అధికారులు, రాష్ట్రాల అధికారులు కూడా పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యకు స్వస్తి పలకడానికి ఓ ముసాయిదా తీర్మానాన్ని కూడా రూపొందించారు.

ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అసోం, మేఘాలయ మధ్య 50 ఏళ్లుగా ఉన్న సరిహద్దు సమస్య పరిష్కారమైందని అమిత్‌షా పేర్కొన్నారు. మొత్తం 12 అంశాలపై గొడవలుండగా? 6 అంశాలపై ఇరు రాష్ట్రాల సీఎంలు ఓ అంగీకారానికి వచ్చారని, సంతకాలు కూడా చేశారన్నారు. అంటే.. దాదాపుగా 70 శాతం సమస్య పరిష్కారమైందని వివరించారు. ఇక.. మిగతా 6 అంశాలపై కూడా త్వరలోనే ఓ అంగీకారం కుదురుతుందని ప్రకటించారు. 50 ఏళ్లుగా నలుగుతున్న సరిహద్దు సమస్య పరిష్కారానికి చిత్త శుద్ధితో కృషి చేసిన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్‌షా ధన్యవాదాలు తెలిపారు.

సరిహద్దు సమస్యను పరిష్కరించడంలో తగిన సూచనలిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తమ రాష్ట్రం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎం కోన్రాడ్ సంగ్మా ప్రకటించారు. ప్రస్తుతం మొదటి దశ తీర్మానాలు జరిగాయని పేర్కొన్నారు. ఇక? ఈ కమిటీలో కీలక పాత్ర పోషించిన అధికారులకు, అసోం ముఖ్యమంత్రి హిమంతకు ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన వివాదాలను త్వరలోనే పరిష్కరించుకుంటామని సీఎం కోన్రాడ్ సంగ్మా తెలిపారు.

ఇదో చారిత్రకమైన రోజు అని అసోం సీఎం హిమంత విశ్వ శర్మ అభివర్ణించారు. మిగతా వివాదాలను కూడా త్వరలోనే పరిష్కరించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక తాము తమ రాష్ట్ర అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని సీఎం హిమంత విశ్వ శర్మ అన్నారు.

ఏపీలో ఆన్ లైన్ లో టిక్కెట్ల అమ్మకాలు- ఎల్-1గా నిలిచిన జస్ట్ టికెట్స్ సంస్థ

అమరావతి, మార్చి 29:ఇకపై సినిమా టికెట్లు ఆన్ లైన్ లోనే లభించనున్నాయి. ఆన్ లైన్ లో టికెట్ అమ్మకాలకు టెండర్లను పూర్తి చేసింది జగన్ సర్కార్. ప్రైవేట్ సంస్థల కంటే తక్కువ ధరకే లభించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఆన్ లైన్ టికెట్ల అమ్మకాలకు రెండు సంస్థలు పోటీ పడగా.. జస్ట్ టికెట్స్ సంస్థ ఎల్-1గా నిలిచినట్లు సమాచారం. ఏప్రిల్ 1 నుంచి ఆన్ లైన్ లో టికెట్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఆన్ లైన్ లో టికెట్లను విక్రయించగా వచ్చిన డబ్బును ప్రభుత్వమే థియేటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వనుంది. ఈ నిర్ణయంతో బ్లాక్ టికెట్స్ దందాకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఒత్తిడి లేని పరీక్షల నిర్వహణకు పరీక్ష పె చర్చ ఒక ప్రజా ఉద్యమంగా సాగాలి .... శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, మార్చి 29:2022 ఏప్రిల్ 1వ తేదీన జరిగే 5వ పరీక్షా పే చర్చా సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వివిధ అంశాలపై చర్చిస్తారని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు తెలిపారు. పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ఏడాదిలో ఒకేసారి నిర్వహిస్తున్నామని, దీనికోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని మంత్రి అన్నారు. లైవ్ ప్రోగ్రామ్‌లో విద్యార్థులు అడిగే పరీక్షల ఒత్తిడి మరియు సంబంధిత రంగాలకు సంబంధించిన ప్రశ్నలకు ప్రధాని తన ప్రత్యేక ఆకర్షణీయమైన శైలిలో ఈ కార్యక్రమంలో ప్రతిస్పందిస్తారని ఆయన తెలిపారు.

పరీక్ష పె చర్చ కార్యక్రమం ఒకే ప్రజా ఉద్యమంగా సాగుతుందని శ్రీ ప్రధాన్ తెలిపారు. కోవిడ్-19 రూపంలో ఎదురైన సమస్యల నుంచి బయటపడి సాధారణ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో పరీక్ష పె చర్చ కార్యక్రమానికి ప్రాధాన్యత ఏర్పడిందని అన్నారు. కోవిడ్ ముగియడంతో పరీక్షల నిర్వహణ విధానం మారిందని అన్నారు. పరీక్షలు గతంలో మాదిరిగా ఆఫ్ లైన్ విధానంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో పరీక్ష పె చర్చ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు. విద్యార్థులతో దేశ ప్రధానమంత్రి నేరుగా మాట్లాడడం కార్యక్రమం ప్రత్యేకత అని మంత్రి అన్నారు. రాష్ట్ర గవర్నర్ల సమక్షంలో జరిగే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన విద్యార్థులు పాల్గొంటారని, వారు రాజ్‌భవన్‌లను సందర్శిస్తారని ఆయన తెలియజేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పరీక్ష పె చర్చ భారతదేశం అంతటా మాత్రమే కాకుండా ఇతర దేశాలలో కూడా ప్రసారం అవుతుందని అన్నారు. ప్రవాస భారతీయులకు కార్యక్రమం చేరువ అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సామూహిక ఉద్యమంగా మార్చేందుకు, విద్యార్థులకు ఒత్తిడి లేని పరీక్షలు నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

ఒత్తిడి లేని వాతావరణాన్ని యువతకు అందించాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో పరీక్ష పె చర్చ ప్రజా ఉద్యమంగా సాగుతుందని శ్రీ ప్రధాన్ అన్నారు. దీనిలో పాల్గొంటున్న వారిని ఆయన 'ఎగ్జామ్ వారియర్స్' గా అభివర్ణించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజాన్ని ఒక తాటి పైకి తేవాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి కార్యక్రమానికి రూపకల్పన చేసారని ఆయన వివరించారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి వెలికి తీసి ప్రోత్సహించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ప్రతి విద్యార్థి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలియజేయడానికి వీలు కలుగుతుందని అన్నారు.

5వ విడత పరీక్ష పె చర్చ కార్యక్రమం న్యూ ఢిల్లీలో ఉదయం 11 గంటలకు తల్కతోరా స్టేడియం నుండి టౌన్ హాల్ ఇంటరాక్టివ్ ఫార్మాట్‌లో జరుగుతుందని మంత్రి తెలియజేశారు. భారతదేశం మరియు విదేశాల నుంచి కోట్లాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ప్రధాన మంత్రికి ప్రశ్నలు అడిగే విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. వివిధ అంశాలపై ఆన్‌లైన్ లో నిర్వహించిన సృజనాత్మక రచనల పోటీ ఆధారంగా ఎంపిక జరిగిందని శ్రీ ప్రధాన్ తెలియజేశారు. ఈ పోటీ 28 డిసెంబర్ 2021 నుంచి 3 ఫిబ్రవరి, 2022 వరకు ఓఎఉనీల ప్లాట్‌ఫారమ్ ద్వారా నిర్వహించబడింది. సృజనాత్మక రచనల పోటీలో ఈ ఏడాది 15.7 లక్షల మంది పాల్గొనడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

పోటీ విజయం సాధించి కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రశంసా పత్రం మరియు ప్రధానమంత్రి రాసిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకం తో కూడిన ప్రత్యేక పరీక్షా పే చర్చా కిట్‌ను అందజేస్తారు.

పాఠశాల విద్య , అక్షరాస్యత విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించబడుతోంది. పరీక్ష పె చర్చ మొదటి మూడు కార్యక్రమాలు న్యూ ఢిల్లీలో టౌన్-హాల్ ఇంటరాక్టివ్ ఫార్మాట్‌లో జరిగాయి. ప్రైమ్ మినిస్టర్స్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ "పరీక్ష పే చర్చ 1.0" 1వ ఎడిషన్ 16 ఫిబ్రవరి 2018న జరిగింది. పాఠశాల మరియు కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమంగా 2వ ఎడిషన్ "పరీక్ష పే చర్చ 2.0" 2019 జనవరి 29న మరియు 3వ ఎడిషన్ 20 జనవరి 2020 న జరిగాయి. . కోవిడ్ 19 మహమ్మారి కారణంగా నాల్గవ ఎడిషన్ ఆన్‌లైన్‌లో 7 ఏప్రిల్ 2021న నిర్వహించబడింది.

కార్యక్రమం దూరదర్శన్ (డీడీ నేషనల్, డీడీ న్యూస్, డీడీ ఇండియా), రేడియో ఛానెల్‌లు, టీవీ ఛానెల్‌లు, విద్యా మంత్రిత్వ శాఖ యూట్యూబ్ ఛానెల్‌లు, నిజీతీవనిటతీజీఎనీటతి, జూఎనీతినిటతిజీ, జూతిఎతినిటతిజీ, దూరదర్శన్ నేషనల్, ఓఎఉ నీలఎనిటతిజీ, డీడీ న్యూస్ , రాజ్యసభ టీవీ, స్వయంప్రభ సహా డిజిటల్ మీడియా లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

ఢిల్లీలోని పృథ్వీ భవన్‌లో సైన్స్ సెక్రటరీలందరితో సంయుక్త సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, మార్చి 29:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఎర్త్ సైన్సెస్, పీఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ స్పేస్ శాఖల సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ఢిల్లీలోని పృథ్వీ భవన్‌లో సైన్స్ డిపార్ట్‌మెంట్ల సెక్రటరీల నెలవారీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఫిబ్రవరి 16న జరిగిన చివరి సమావేశంలో చర్చించిన అనేక ఇతర అంశాలపై సాధించిన పురోగతితో పాటు నేషనల్ సైన్స్ కాన్క్లేవ్ ముసాయిదా ఎజెండా, సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ పాలసీ (ఎస్టీఐపీ) ముసాయిదాను కేంద్ర మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు.

గత సమావేశంలో గుర్తించిన 16 చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)ని సమీక్షిస్తూ ఆయన వివిధ విభాగాలకు అనేక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ప్రతిపాదిత నేషనల్ సైన్స్ కాన్క్లేవ్ ముసాయిదాను సమీక్షిస్తూ, రాష్ట్రాలు, పరిశ్రమల ప్రతినిధులు ఇతర వాటాదారులతో కూడిన కాన్క్లేవ్లో నేపథ్య (థీమాటిక్), రాష్ట్ర-నిర్దిష్ట చర్చలను చేర్చవచ్చని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. వివిధ విభాగాలను ఏకీకృతం చేయడం, అతివ్యాప్తి చెందే కార్యకలాపాలను నివారించడం వల్ల ప్రతి విభాగం మెరుగైన ఉత్పాదకత ఇవ్వడానికి దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫెలోషిప్‌ల చెల్లింపులో జాప్యానికి సంబంధించిన అంశంపై కూడా డాక్టర్ సింగ్ ఆదేశాలు ఇచ్చారు.

స్టార్టప్‌ల కోసం ఎదురుచూడకుండా వాటి కోసం వేటాడి గుర్తించాలని అన్ని శాఖల అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు. వారికి మద్దతు ఇవ్వడానికి తయారు చేసిన కొన్ని మార్గదర్శకాల ఆధారంగా అర్హులైన స్టార్టప్‌లను గుర్తించి వాటిని గుర్తించాలని సూచించారు.

స్టార్టప్‌ల విజయగాథలను ప్రదర్శించి, వీలైన చోట వాటిని ప్రోత్సహించాలని కూడా కేంద్ర మంత్రి శాఖల అధికారులను కోరారు. విజ్ఞాన్ ప్రసార్‌లో అన్ని ఎస్‌ఉటీ డిపార్ట్‌మెంట్ల కోసం అంతర్-మంత్రిత్వ సమీకృత మీడియా సెల్‌ను ఏర్పాటు చేసే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై మరింత చర్చ అవసరమని నిర్ణయించారు.

ఎస్టీఐటీ ముసాయిదా ప్రకారం, స్టార్టప్, నవకల్పనలకు సంబంధించిన పదాలను చేర్చడం కోసం ప్రజల సూచనలను ఆహ్వానించాలన్నారు. 2030 నాటికి పరిశోధన ఫలితాల నాణ్యతలో భారతదేశాన్ని టాప్ 5లో ఉంచే మార్గాలను అనుసరించాలని స్పష్టం చేశారు. 2030 నాటికి సైన్స్‌లో 30% మంది మహిళల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా చేసుకోవడం వంటి అంశాలపై చర్చించారు. 2030 నాటికి ఎస్టీఐలో అగ్రశ్రేణి 3 గ్లోబల్ లీడర్‌లలో భారతదేశాన్ని చేర్చడం,

2030 నాటికి సాంకేతికతలో భారతదేశం ఆత్మనిర్భర్తను ఎలా సాధించగలదనే దానిపై క్షుణ్ణంగా చర్చించారు.

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ స్పేస్, సెక్రటరీ, మంత్రిత్వశాఖఎర్త్ సైన్సెస్, సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ బయోటెక్నాలజీ, సెక్రటరీ, టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఇతర సైన్స్ విభాగాల ప్రతినిధులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక మంత్రిత్వ శాఖ వివిధ పథకాల ద్వారా సరిహద్దు ప్రాంతాలలో పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోంది: శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 29:పర్యాటక మంత్రిత్వ శాఖ తన వివిధ పథకాల ద్వారా సరిహద్దు ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోంది. ఇది స్వదేశ్ దర్శన్ మరియు తీర్థయాత్రల పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మికం, హెరిటేజ్ ఆగ్మెంటేషన్ డ్రైవ్ (ప్రసాద్)పై రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు/కేంద్ర ఏజెన్సీలకు దాని ప్రధాన పథకాల కింద సరిహద్దు రాష్ట్రాలతో సహా దేశంలోని పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. అలాగే వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికల సమర్పణ, నిధుల లభ్యత మరియు స్కీమ్ మార్గదర్శకాలకు కట్టుబడి ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఇంకా, పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో కలిసి మంత్రిత్వ శాఖ ఆర్‌సిఎస్ ఉడాన్ 3 కింద గుర్తించబడిన పర్యాటక మార్గాల అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

రాష్ట్ర పర్యాటక శాఖలు మరియు ఇతర వాటాదారుల సన్నిహిత సమన్వయంతో సరిహద్దు జిల్లాల సవాళ్లు, పర్యాటక అభివృద్ధి, సంస్థాగత పర్యావరణం మరియు భద్రతా అడ్డంకులను పరిష్కరించడానికి కూడా పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు చేపట్టింది. ఇంకా, మంత్రిత్వ శాఖ సరిహద్దు రాష్ట్రాలతో సహా "అతిథ్యంతో సహా డొమెస్టిక్ ప్రమోషన్ ఉ పబ్లిసిటీ" (డిపిపిహెచ్) మరియు "మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎపిఎండీ)తో సహా ఓవర్సీస్ ప్రమోషన్ ఉ పబ్లిసిటీ" వంటి వివిధ కార్యక్రమాల ద్వారా భారతదేశాన్ని సమగ్ర పద్ధతిలో ప్రమోట్ చేస్తుంది. మంత్రిత్వశాఖ చేపట్టిన కార్యకలాపాలలో భాగంగా దేశానికి విదేశీ పర్యాటకుల రాకపోకలను పెంచే లక్ష్యంతో భారతదేశంలోని వివిధ పర్యాటక గమ్యస్థానాలు మరియు ఉత్పత్తులను ప్రోత్సహించడానికి "ఇన్‌క్రెడిబుల్ ఇండియా" బ్రాండ్-లైన్ క్రింద అంతర్జాతీయ మార్కెట్‌లలో ప్రింట్, ఎలక్ట్రానిక్, ఆన్‌లైన్ మరియు అవుట్‌డోర్ మీడియా ప్రచారాలను క్రమం తప్పకుండా చేపడుతోంది. పర్యాటక మంత్రిత్వ శాఖ తన వెబ్‌సైట్ మరియు సోషల్ మీడియా ప్రమోషన్‌ల ద్వారా వివిధ పర్యాటక గమ్యస్థానాలు మరియు ఉత్పత్తులను క్రమం తప్పకుండా ప్రచారం చేస్తుంది.

వీటితో పాటు భారతదేశ పర్యాటక సామర్థ్యాన్ని ప్రదర్శించడం మరియు దేశానికి పర్యాటకాన్ని ప్రోత్సహించడం అనే లక్ష్యంతో విదేశాలలో ఉన్న ఇండియా టూరిజం కార్యాలయాల ద్వారా విదేశాలలో ముఖ్యమైన మరియు సంభావ్య పర్యాటక ఉత్పాదక మార్కెట్‌లలో ప్రమోషనల్ కార్యకలాపాల శ్రేణిని చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమాలలో ప్రయాణ ఉత్సవాలు మరియు ప్రదర్శనలలో పాల్గొనడం; రోడ్ షోలు నిర్వహించడం, "భారత్ గురించి తెలియజేయడం"పై సెమినార్లు ఉ వర్క్‌షాప్‌లు; భారతీయ ఆహార ఉత్సవాలను నిర్వహించడం మరియు మద్దతు ఇవ్వడం; బ్రోచర్ల ప్రచురణ, ఉమ్మడి ప్రకటనలు మరియు బ్రోచర్ మద్దతును అందించడం మరియు మంత్రిత్వ శాఖ యొక్క ఆతిథ్య కార్యక్రమం కింద దేశాన్ని సందర్శించడానికి మీడియా ప్రముఖులు, టూర్ ఆపరేటర్లు మరియు అభిప్రాయ రూపకర్తలను ఆహ్వానించడం వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాలలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క కొన్ని ప్రధాన కార్యక్రమాలు మరియు ప్రయత్నాలు క్రింద ఇవ్వబడ్డాయి:

పంజాబ్‌లోని అట్టారీ జాయింట్ చెక్ పోస్ట్ వద్ద పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం సరిహద్దు భద్రతా దళానికి రూ.1312 లక్షలు మంజూరు చేయబడ్డాయి.

అస్సాం (నేమాటి, పాండు, జోగిఘోపా మరియు బిస్వనాథ్ ఘాట్) జాతీయ జలమార్గాలు నంబర్ 1 మరియు 2లో రివర్ క్రూయిజ్ యొక్క ఎమ్మార్కేషన్/డింబార్కేషన్ యొక్క 9 ప్రధాన పాయింట్ల వద్ద జెట్టీల నిర్మాణం కోసం ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ)కి రూ.2803.05 లక్షలు మంజూరు చేయబడ్డాయి.

పిహెచ్‌డీసీసీఐ సమన్వయంతో తీసుకున్న ప్రత్యేక చొరవలో దేశంలోని సంబంధిత సరిహద్దు ప్రాంతాలలో స్థానికులు మరియు సంబంధిత వాటాదారుల మధ్య పర్యాటక విద్యను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ వెబ్‌నార్లు నిర్వహించబడ్డాయి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కీయింగ్ అండ్ మౌంటెనీరింగ్ (ఐఐఎస్ఎం), పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని గుల్‌మార్గ్ జనవరి 2021లో కార్గిల్‌లోని డ్రాస్‌లో ఐస్-స్కేటింగ్ ఈవెంట్ మరియు జాతీయ స్థాయి ఐస్ హాకీ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించింది.

రోడ్ కనెక్టివిటీ మరియు వే సైడ్ సౌకర్యాలు - మొదటి దశలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం కోసం టూరిజం మంత్రిత్వ శాఖ రోడ్డు రవాణా ఉ హైవేల మంత్రిత్వ శాఖతో ఐకానిక్ సైట్‌లు మరియు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌లతో సహా 50 టూరిజం డెస్టినేషన్‌ల జాబితాను పంచుకుంది. ఇప్పటికే మంచి రోడ్డు కనెక్టివిటీ ఉన్న చోట 15-20 కి.మీ.ల దూరంలో దారి పక్కనే సౌకర్యాలు, ప్రముఖ సంకేతాలు మరియు ప్రాంతాన్ని సుందరీకరించడం వంటి వాటిని ఏర్పాటు చేయాలని రోడ్డు రవాణా ఉ రహదారుల మంత్రిత్వ శాఖను అభ్యర్థించారు. పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తించిన 50 గమ్యస్థానాలలో 23 రోడ్డు రవాణా ఉ రహదారుల మంత్రిత్వ శాఖ/నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలోకి వస్తాయని, ఇక్కడ పనులు జరుగుతున్నాయని, అలాగే వాటిలో మూడు (03) బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బిఆర్ఓ) కింద వస్తాయని రోడ్డు రవాణా ఉ రహదారుల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

ఆ పార్టీ రాత్రికి రాత్రే జాతీయ పార్టీ కాలేదు : ప్రశాంత్ కిశోర్

న్యూఢిల్లీ, మార్చి 29:అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా అవతరించేందుకు 15-20 సంవత్సరాలు పడుతుందని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఆ పార్టీ అయినా జాతీయ పార్టీ కావాలంటే 20కోట్ల ఓట్లు రావాలన్నారు. 2019లో ఆమ్ ఆద్మీ పార్టీకి 27లక్షల ఓట్లు వచ్చాయని.. ఇప్పటి వరకు దేశంలో కాంగ్రెస్, బీజేపీ మాత్రమే జాతీయ పార్టీలుగా ఆవిర్భవించాయన్నారు. దేశంలో అనేక పార్టీలు ఆ దిశగా ప్రయత్నించాయని, కానీ సాధ్యపడలేదన్నారు. రాత్రికి రాత్రే ఏదీ జరుగదని, దానికి సమయం కావాలన్నారు.

ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. సిద్ధాంతరపరంగా ఏ పార్టీ అయినా జాతీయ పార్టీగా మారొచ్చని, కానీ చరిత్రను పరిశీలిస్తే బీజేపీ, కాంగ్రెస్ దేశవ్యాప్తంగా చేరుకోగలిగినట్లు తెలుస్తుందన్నారు. అయితే, అలా మరే పార్టీ చేయలేదని కాదని.. ఇందుకు 15 నుంచి 20 సంవత్సరాల పాటు నిరంతరం కష్టపడాలన్నారు. అలాంటి మార్పు ఒక్క రోజులో జరుగదన్నారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయంపై ప్రశ్నించిన సమయంలో ప్రశాంత్ కిశోర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పాపులారిటీపై ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ.. ప్రజాదరణ అంటే బెంగాల్ ఎన్నికల్లో ఓడిపోకూడదన్నారు.

ఇందుకు ఉత్తరప్రదేశ్ ఎన్నికలను ప్రశాంత్ కిశోర్ ఉదహరించారు. అఖిలేష్ యాదవ్ సభలు సైతం కిక్కిరిసిపోయాయని, ఎన్నికల ఫలితాల్లో ఓటమిని చవి చూడాల్సి వచ్చిందన్నారు. అయితే, నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత నిరుద్యోగం, ద్రవ్యోల్బణం సమస్యలు లేవా? అని ప్రశ్నించగా.. ఆయన స్పందిస్తూ బీజేపీకి 38శాతం ఓట్లు వచ్చాయని, వ్యతిరేకంగా 62శాతం మంది ఓటు వేశారన్నారు. ఈ లెక్కన వంద మందిలో బీజేపీతో కేవలం 38 మంది మాత్రమే ఉన్నారని, ఓటింగ్ సరళి పరంగా ఈ 62 మంది ఒకటికాకపోవడం వల్ల ఒక పార్టీకే లాభం చేకూరుతుందన్న విషయం తెలిసిందేనన్నారు.

దొంగ అరెస్ట్ - నగలు స్వాధీనం - ఎస్ పి ఫక్కీరప్ప

అమరావతి, మార్చి 29:అనంతపురం, ప్రభ న్యూస్ బ్యూరో : జిల్లా కేంద్రంలోని రజాక్ ఫంక్షన్ హాల్ వెనుక వైపున ఉన్న ఓ ఇంట్లో వృద్ధ మహిళను ఇటీవల కొడవలితో బెదిరించి ఆమె మెడలో ధరించిన బంగారు గొలుసు లాక్కెళ్లిన కేసు సహా.. 8 దొంగతనాలు, రాబరీ కేసులను అనంతపురం రూరల్ పోలీసులు ఛేదించారు. తీగలాగితే డొంక కదిలిన చందంగా పోలీసులు చ

రేకుర్తి మైనార్టీ కళాశాలలో ఘనంగా హదీయ కార్యక్రమం..

-56 మంది విద్యార్థులకు సన్మానం..

అరబ్బీ కోర్సు శిక్షణ సర్టిఫికెట్లు ప్రధానం...

కరీంనగర్ , మార్చి 29: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని రేకుర్తి మైనార్టీ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ మోనిక సోనీ పిలుపునిచ్చారు. సోమవారం రేకుర్తి మైనార్టీ కళాశాలలో అరబ్బీ కోర్సు..ఖురాన్ పఠనం పూర్తి చేసుకున్న 56 మంది విద్యార్థులను పూలమాలలతో సన్మానించారు. ఆధ్యాత్మిక అరబ్బీ శిక్షణ కోర్సు పూర్తి చేసుకున్న సర్టిఫికేట్లను, స్కాఫ్ లను ప్రధానం చేశారు. జమాతే ఇస్లామీ మహిళా విభాగం నుండి పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆధ్యాత్మిక ఖురాన్ పఠనం చదివించిన అరబ్బీ టీచర్ జవేరియా సమ్రీన్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోనిక సోనీ, అకాడమిక్ కోఆర్డినేటర్ మేరాజ్, వార్డెన్ ఫహిమున్నిసా బేగం, జమాతే ఇస్లామీ ప్రతినిధులు అస్మా ఫిర్దౌస్, రహ్మాతున్నిసా, అయేషా ఫాతిమా, కళాశాల ఉపన్యాసకురాళ్లు, అధ్యాపకురాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సెమి కండక్టర్ చిప్స్ సరఫరాను పెంచేందుకు పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 29:ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సూచించినట్టుగా సెమికండక్టర్ల చిప్స్ సరఫరాలను పెంచేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దిగువ పేర్కొన్న ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలిపిందిః

ఎ) ఘనదృక్పక్తి పౌనఃపుణ్యాన్ని(హైపవర్ ఫ్రీక్వెన్సీ) కలిగిన ఎలక్ట్రానిక్స్ కోసం ఇన్క్యుబేటర్ (స్థిరోష్ణ పేటిక) , గాలియం నైట్రైడ్ అనుకూల వాతావరణ వ్యవస్థకు తోడ్పడే కేంద్రం ఏర్పాటు.

బి) పిఎల్ఐ పథకం కింద ఎన్ఎఎన్డి ఫ్లాష్ మెమొరీను కూర్చి, పరీక్షించి, ముద్రించి, ప్యాకేజింగ్ (ఎటిఎంపి) కోసం ప్రాజెక్టు ఏర్పాటు. సి) ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ – ఉత్పత్తితో అనుసంధానమైన ప్రోత్సాహకం) పథకం కింద ట్రాన్సిస్టర్లు, డయోడలు తదితర విలక్షణ సెమికండక్టర్ పరికరాల కోసం ప్రాజెక్టు.

డి) ఎలక్ట్రానిక్ భాగాలు, సెమికండక్టర్లు (ఎస్పిఇసిఎస్) ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు పథకం కింద ఆర్థిక ప్రోత్సాహకాలు)

ఈ సమాచారాన్ని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ క్రిషన్ పాల్ గుర్జర్ మంగళవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక జవాబులో వెల్లడించారు.

సిరిసిల్లలో తెలుగుదేశం పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల,మార్చి 29:(నేటినిజం ప్రతినిధి):తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం సిరిసిల్ల పట్టణఅధ్యక్షుడుఉరాష్ట్ర కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి,తెలుగుదేశం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 మార్చి 1982 లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో మచ్చ ఆంజనేయులు,దుమాల సత్యనారాయణ, ఆడేప్ లక్ష్మీనారాయణ,రిక్కమల్ల మనోజ్ కుమార్, మోతె రాజిరెడ్డి,మొహమ్మద్ సలీం, మొహమ్మద్ ఆయూబ్ ఖాన్,పంజా బాలరాజు,మిద్దె ప్రకాష్, పిస్క మల్లేశం,అల్లం శివమ్మా, మహమ్మద్ సల్మాన్ ఫర్వేజ్ వర్సీ తదితరులు పాల్గొన్నారు..



మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, మార్చి 29:నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పనులను మేయర్ బుచ్చిరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.కోటి ప్రభుత్వ నిధులతో బోడుప్పల్ మల్లాపూర్ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ వెజ్–నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

అనంతరం నగర పరిధిలోని 16డివిజన్ బీఎల్ నగర్ కాలనీలో రూ.50 లక్షల మున్సిపల్ సాదారణ నిధులతో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో బస్తీ దవాఖాలతో నిరుపేదలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. త్వరలో బోడుప్పల్ నగరప్రజలకు వందపడకల దవాఖాన అందుబాటులోకి వస్తుందన్నారు.కార్యక్రమంలో కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు, మెడికల్ ఆఫీసర్ డా. సుజాతరావు, తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలపై పోలీసుల కొరడా.. 11 మంది పందెం రాయుళ్ల అరెస్టు

కరీంనగర్ , మార్చి 29: (నేటినిజం ప్రతినిధి): కోళ్ల పందాలపై పెద్దపల్లి పోలీసులు కొరడా జులుపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బండారి కుంటలో కోళ్ల పందాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారని పెద్దపల్లి సిఐ ప్రదీప్కుమార్ పేర్కొన్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న వారితోపాటు 11 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పరారయ్యారన్నారు. 10 పందెం కోళ్లను అదుపులోకి తీసుకోవడంతో పాటు పందెంరాయుళ్ల నుండి 20 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నిర్వాహకులు, కోళ్ల పందాలు ఆడుతున్న ఫజియొద్దిన్, బట్టల రాజు, మన్నం పవన్ కుమార్, మాధవరపు శివయ్య, రాగిని గోపాల్, మహమ్మద్ గౌస్, మహమ్మద్ షఫీ, పిడుగు సదయ్య, సాయి, ఎస్.కె జుబేర్, మహమ్మద్ యూనిస్ లను తీసుకున్నామన్నారు. ఎవరైనా కోళ్ల పందాలు నిర్వహించినా, ఆడిన చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని సిఐ తెలిపారు.

తన స్థలాన్ని ఎంపీ కబ్జా చేశారని నేనెక్కడా అనలేదు: ఎస్పీ మధు

విశాఖ: తన స్థలాన్ని ఎంపీ కబ్జా చేశారని నేనెక్కడా అనలేదని ఎస్పీ మధు అన్నారు. తన స్థలంలో గోడ కడుతుంటే ఎంపీ అడ్డుకున్నారని చెప్పారు. అందుకే పోలీసులకు ఫిర్యాదు చేశానని ఇంటెలిజెన్స్ ఎస్పీ మధు పేర్కొన్నారు. 2016లో స్నేహితులతో కలిసి 531 గజాలు కొనుగోలు చేశానని తెలిపారు. అలాగే 2018లో జీవీఎంసీ ప్లాన్ అప్రూవల్ కోసం వెళ్లామన్నారు. కేవలం 168 గజాలే తమకు చెందుతుందని.. మిగిలినది ప్రభుత్వ భూమి అని చెప్పారు. అధికారుల అనుమతితో 168 గజాల స్థలంలో రక్షణ గోడ కడుతున్నా పనులు ఆపాలని ఎంపీ అన్నారని, అందుకే ఎంపీ పేరు ప్రస్తావించానని చెప్పారు.

రామానుజన్ మ్యాథ్స్, సి.వి.రామన్ సైన్స్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాం కు

కరీంనగర్ , మార్చి 29: (నేటినిజం ప్రతినిధి): రామాంజనేయులు మ్యాథ్స్ పీవీ రమణసైన్స్ఒలంపియాడ్లో కొత్తపల్లి అల్ఫోర్స్ ఇటెక్నో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం కొత్త పల్లి లోని ఇ టెక్నో స్కూల్లో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా .వి . నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పలు విషయాల పట్ల అవగాహన కల్పించాలని మరియు సామాజిక స్పృహ చాలా విలవైనదని తెలుపుతూ ప్రతిఒక్కరు పోటీతత్వంతో పాటు విజయం పొందేటువంటి అవకాశాలను మెరుగుపర్చుకోవడమే కాకుండా సాధించి మార్గదర్శకంగా ఉండాలని కోరారు . ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని విషయాలను విశ్లేషించి వారికి వివిధ పరీక్షలకు ఉపయోగపడేటువంటి విద్యను అందించాలని వారు కోరారు . నేడు చాలా మంది అవగాహన లేకపోవడం వలన ఎన్నో విషయాలు కోల్పోతున్నారని ఆ విషయాన్ని భర్తి చేయడానికై మరియు విద్యార్థులకు జ్ఞానం పెంపొందించడమే లక్ష్యంగా వలు పోటీ పరీక్షలను ప్రాథమికంగా నిర్వహిస్తు వివిధ దశలలో నిర్వహింపబడే పలు ప్రతిభా పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు .

ఇటీవల కాలంలో ఖ్యాతిగాంచిన పోటీ పరీక్షల సంస్థ అయిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి సి.వి. రామన్ సైన్స్ ఒలంపియాడ్లో బి . ఆధారెడ్డి , 7 వ తరగతి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు , యన్.సుమాక్షిత్ రెడ్డి 6 వ తరగతి , రామానుజన్ మాథ్స్ ఒలంపియాడ్లో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నారని వారు తెలిపారు . సి.వి.రామన్ సైన్స్ ఒలంపియాడ్ : యస్ . ఆశీశ్ రెడ్డి , 8 వ తరగతి , రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు , డి.వివేక్ , జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకు , అశ్విత 9 వ తరగతి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , జి.హసిత్ రెడ్డి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , యన్ . శరని చంద్ర 8 వ తరగతి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , యు.హాసిని 9 వ తరగతి , జిల్లాస్థాయి ద్వితీయ ర్యాంకు , టి.హనిత్ 4 వ తరగతి , జిల్లా కన్సోలేషన్ బహుమతి మరియు ఎం.చిన్మయి , 8 వ తరగతి , జిల్లా కన్సోలేషన్ బహుమతి , రామనుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ : కె . నక్షత్రా రెడ్డి 7 వ తరగతి , రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు , పి.జయవర్ధన్ 7 వ తరగతి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , వి . శ్రీమని సాయి 6 వ తరగతి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , బి . ఆయుష్మాన్ 5 వ తరగతి , జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు , ఆర్ . రెయాన్స్ పటేల్ 4 వ తరగతి , జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకు , ఆర్ . సుహాన్ పటేల్ 4 వ తరగతి , జిల్లాస్థాయి ద్వితీయ ర్యాంకు , పి.శ్రీష్మా రెడ్డి 7 వ తరగతి , జిల్లాస్థాయి కన్సోలేషన్ బహుమతి , హెమగ్నవర్ధన్ రెడ్డి 6 వ తరగతి , జిల్లాస్థాయి కన్సోలేషన్ బహుమతి , కె . దిక్షా రెడ్డి 5 వ తరగతి , జిల్లాస్థాయి కన్సోలేషన్ మరియు టి . ధృవ్ 4 వ తరగతి , జిల్లాస్థాయి కన్సోలేషన్ బహుమతి . ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు .

మన చరిత్రను మనమే రాసుకుందాం : జూలూరి గౌరీశంకర్

నల్లగొండ , మార్చి 29:రాసుకుందాం అనే వినూత్న అంశానికి తెలంగాణ సాహిత్య అకాడమీ శ్రీకారం చుట్టింది. అకాడమీ అధ్యక్షుడు జూలూరి పల్లె ప్రాజెక్టుగా జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ)ను ఎంపిక చేసి విద్యార్థులచే ఆయా గ్రామ, పట్టణ చరిత్రను రాసేలా చేస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ వనమాల చంద్రశేఖర్‌తో కలిసి ఎన్జీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి స్ఫూర్తిని నింపారు.

ఈ సందర్భంగా జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ.. చరిత్ర మూలాలను మనం రాబోయే తరాలకు ఇచ్చే సంపదని, దానిలో భాగమే మన చరిత్రను మనమే రాసుకునే అనే అంశం అన్నారు. దీంతో గుణాత్మక మైన మార్పు వస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరుగుతున్న పరిణామంలో ఇది ఒక మంచి శుభసూచకంగా మారిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ దూబే 15 మంది విద్యార్థులతో 1950-51 సం.లో శామీర్ పేట లో పర్యటించి అక్కడి సామాజిక అంశాలపై రాసిన గ్రంథమే 'ఇండియన్ విలేజ్' (భారత గ్రామం) పుస్తకం రాశారు.

అది ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుస్తకంగా నేడు ప్రాచుర్యంలో ఉందన్నారు. నేడు ఆ గ్రంథమే సామాజిక శాస్త్రాలకు గ్రామీణ ప్రాంతాలపై పరిశోధనకు నిదర్శనంగా మారిందన్నారు. బీఎన్ శాస్త్రి 1200 పేజీలతో చరిత్ర అంశాలతో ఒక పుస్తకం రాశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో తో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మన చరిత్ర మనం రాసుకుందాం అనే అంశాన్ని ఎన్జీ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు పరిచయం చేశామన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ వనమాల చంద్రశేఖర్, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి దీనిలో కీలక భూమిక పోషించి జిల్లాలోని అన్ని గ్రామాల నైసర్గిక స్వరూపం, సామాజిక, ఆర్థిక అంశాలను అందిస్తారని ఇది కొత్త చరిత్ర రాస్తున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని అంశాలతో పూర్తి సమగ్ర చరిత్రను సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పుస్తక రూపంలో ప్రచురిస్తాం అన్నారు. కాగా, విద్యార్థులు సంతోషంగా ఈ సంకల్పంలో భాగస్వామ్యం అవుతామని చప్పట్లతో అంగీకరించారు.

ప్రముఖ వాగ్గేయకారుడు అంబటి వెంకన్న, డాక్టర్ సినారె అవార్డు గ్రహీత మునాస వెంకట్, ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఉపాధ్యక్షుడు ఎంవీ గోనారెడ్డిలు మాట్లాడుతూ.. ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ బొల్లోజు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, రచయితలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణపై దొంగ ప్రేమ ఆపండి..

రాహుల్ గాంధీపై మంత్రి హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్, మార్చి 29: కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ధాన్యం సేకరణ విషయంలో టీఆర్ఎస్ పార్టీ తమ నైతిక బాధ్యతను విస్మరిస్తుందని రాహుల్ చేసిన ట్వీట్‌పై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తెలంగాణపై దొంగ ప్రేమ, మొసలి కన్నీళ్లు ఆపాలని రాహుల్‌కు మంత్రి చురకలంటించారు.

తెలంగాణ రైతుల మేలు కోరుకునేవాళ్లే అయితే పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలతో కలిసి కాంగ్రెస్ ఎంపీలు కూడా ఆందోళన చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతుల ఉసురుపోసుకుంటున్న కేంద్రం తీరును ఎండగట్టే పని చేయాలని సూచించారు. ఒకే దేశం – ఒకే సేకరణపై కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల విషయంలో కూడా రాజకీయాలు చేసి తెలంగాణ సమాజంలో మీ పరువును తీసుకోవద్దు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

చెన్నూరు పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, మార్చి 29: : విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం కేసీఆర్ ఆ రంగాలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బడులను బాగు చేయాలని, విద్యార్థులకు ఉచితంగా విద్య అందచేయాలని సీఎం సంకల్పించారని మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఎంపిక చేసిన స్కూల్స్‌లో ఆధునీకరణ పనులు మొదలయ్యాయని చెప్పారు. మూడు విడతలుగా మొత్తం పాఠశాలలను బాగు చేయాలని నిర్ణయించామన్నారు. మొదటి విడతగా ఎంపిక చేసిన పాఠశాలలను బాగు చేసే బాధ్యతను ప్రభుత్వంతోపాటు పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అంతా కలిసి కృషి చేయాలన్నారు. తన వంతుగా చెన్నూరు పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు

సీతారాముల కల్యాణానికి రావాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 29: భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి రావాలని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని ఆలయ అధికారులు ఆహ్వానించారు. ఆలయ అధికారులు, వేదపండితులు మంగళవారం గచ్చిబౌలి లోనిలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.ఏప్రిల్ 10న జరగనున్న స్వామి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక, వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. మిథిల ప్రాంగణంలో జరిగే కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి తెలిపారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

రాజన్న సిరిసిల్ల,మార్చి 29:(నేటినిజం ప్రతినిధి):తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం వేములవాడ పట్టణంలో పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి పులి రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పులి రాంబాబు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి తారకరా మారావు పేద ప్రజలకు రెండు పూటలా అన్నం పెట్టాలని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని,ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయం అనే ఉద్దేశ్యంతో 1983 లో స్థాపించిన అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చిందని,అనుకున్నట్లుగా గానే పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టిన ఘనత,బడుగు బలహీన వర్గాలకు దేవుడు ఎన్ టిఆర్ అని అన్నారు,టి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమం, సెంటిమెంట్ తో మన నీళ్లు,నిధులు, నియామకాలు,మీద అధికారం లోకి వచ్చిందని, కానీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తామని చెప్పి,ఇప్పటి వరకు చేసింది ఏమి లేదని,అన్ని మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. తెలంగాణలో పార్టీ పూర్వవైభవం తీసుకురావాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఈ సందర్భంగా కోరారు. పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమెందర్, నందిపేట రమణ యాదవ్, మహమ్మద్ వలీ, మొహమ్మద్ ఇమ్రాన్, పులి సాయి, రామస్వామి గౌడ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 6 నుంచి ఈ-సెట్ దరఖాస్తులు.. జులై 13న ఈసెట్ ఎంట్రెన్స్

హైదరాబాద్, మార్చి 29: తెలంగాణ ఈ–సెట్ నోటిఫికేషన్ విడుదలైంది. జులై 13న ఈ–సెట్ ప్రవేశ పరీక్ష తేదీని ఇప్పటికే ప్రకటించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. అపరాధ రుసుము రూ.500తో జూన్ 14 వరకు, రూ.2500 అపరాధ రుసుముతో జులై 6 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. జులై 8 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ స్ట్రీమ్‌లకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగుతుంది.సీఐవీ, సీహెచ్ఈఎం, ఎంఈసీ, ఎంఐఎన్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం విభాగాలకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.400, ఇతర అభ్యర్థులకు రూ.800గా నిర్ణయించినట్లు టీఎస్ ఈసెట్ కన్వీనర్ డాక్టర్ కె. విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.